# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

ప్రభాత **వార్త**



గురువారం 14 ఆగష్టు 2025


## ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు

బద్వేలు అర్బన్, ఆగస్టు 13, ప్రభాత వార్త:



జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు, బుధవారం సూపర్వైజర్ మహబూబ్ బాషా , హెల్త్ అసిస్టెంట్ లు జనార్ధన్ రావు , శ్రీరామయ్య లు బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో, ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేస్తున్నాయా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా చెక్‌లిస్ట్‌లో పేర్కొన్న అంశాల ప్రకారం: ఆసుపత్రుల వైద్య సేవల నాణ్యత, రికార్డు నిర్వహణ, వైద్య సిబ్బంది హాజరు,పరికరాల అందుబాటు, శానిటేషన్ మరియు అత్యవసర సేవల సన్నద్ధత, పరంగా తగిన పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా డా. రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. నిబంధనల ఉల్లంఘన జరుగుతుంటే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి ఆలస్యం ఉండద ని హెచ్చరించారు. జిల్లా ఆరోగ్య శాఖ ఇటువంటి తనిఖీలను నిరంతరంగా చేపట్టి, ప్రజలకు భద్రతతో కూడిన మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

## సకాలంలో బియ్యం పంపిణీ చేయాలి

### జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



చౌకదుకాణాన్ని తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :

చౌకదుకాణాల ద్వారా రేషన్ కార్డుదరులకు సకాలంలో బియ్యం పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని బర్మావీధిలో ఉన్న 1081033 షాపు నెంబర్ గల చౌకదుకాణాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌకదుకాణంలో ఉన్న స్టాక్ నిల్వ, కార్డుదారులకు పంపిణీ చేసిన వివరాలు తనిఖీ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చౌకదుకాణాల్లోని సరుకులు పక్కదారి పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్డుదారులకు ప్రతినెల 1నుంచి 15వ తేది లోపు పంపిణీ చేయాలన్నారు. 65ఏళ్ళు పైబడిన వయోవృద్దులు, వికలాంగులకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఈకేవైసి కూడా పూర్తి చేయాలన్నారు. చౌకదుకాణ డీలర్లు బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే రేషన్‌షాపులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట సిఎస్ డిటి ఫిరోజ్‌ఖాన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### పులివెందుల ఒక రౌండ్ లోనే ఫలితం

### రాజంపేట 2 రౌండ్లలో ఫలితం



కౌంటింగ్ ఏర్పాట్లపై మాట్లాడుతున్న కడప జెసి అతిథి సింగ్ సీఈవో

రాజంపేట, ఆగస్టు13 ప్రభాతవార్త

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటి స్థానాల ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన భద్రతా బలగాల మధ్య కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లనుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.జెడ్పిటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి.. బుధవారం సాయంత్రం కడప రిమ్స్ సమీపంలోని మోలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,జేసీ అదితి సింగ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన బ్యాలెట్ బాక్సులను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు సజావుగా, సౌకర్యవంతంగా జరిగేలా సెటప్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు. లెక్కింపు కోసం ఇప్పటికే సిబ్బందిని ఏర్పాటు చేసి మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ ఏజెంట్లు, సూపర్వైజర్లను నియమించి కౌంటింగ్ పై వారికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రౌండ్ల వారీగా కౌంటింగ్ సమాచారం కోసం మీడియా సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఏ చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఏఆర్వోలు జాన్ ఇర్విన్, రంగస్వామి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.మధ్యాహ్నంకల్లా ఫలితాలుపులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉపఎన్నికల ఫలితాలు బుధవారం మధ్యాహ్నం కల్లా వస్తాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెడ్పి సీఈవో ఓబులమ్మ తెలిపారు. పులివెందుల హోటల్ లెక్కింపుకు కౌంటింగ్ 10 టేబుళ్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల పులివెందుల ఫలితం ఒకేరౌండ్‌లో పూర్తికానుంది. అలాగే ఒంటిమిట్ట జెడ్పిటిసి ఓట్ల లెక్కింపుకు 10 టేబుళ్లు ఏర్పాటు చేశారు. అందువ ల్లరెండు రౌండ్లలో ఒంటిమిట్ట ఫలితం పూర్తికానుంది. ఒక్కో టేబుల్‌పై 1,000 ఓట్లు లెక్కించేలా ఏర్పాట్లు చేశారు.






## బొప్పాయి కిలో రూ 9 లేదా10లకు
## కొనేందుకు సిద్ధంగా ఉన్న వ్యాపారులు

### బొప్పాయి ధర తగ్గిపోయిందన్నది తప్పుడు సమాచారం

### రైతుల కోసం హెల్ప్ లైన్ 9573990331, 9030315951

### రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన

రాజంపేట, ఆగస్టు13 ప్రభాతవార్త



బొప్పాయి ధర తగ్గిపోయిందంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని,ప్రచారంలో ఉన్న తప్పుడు వార్తలను రైతులెవరు నమ్మవద్దని, బొప్పాయిని కిలో 9 లేదా 10 రూపాయలకు కొనడానికి వ్యాపారస్తులు సిద్ధంగా ఉన్నారని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బొప్పాయి ధర కిలో 7 రూపాయలకు తగ్గిపోయిందంటూ కొంతమంది దళారులు ఇచ్చే తప్పుడు సమాచారంతో రైతులు నష్టపోతున్నారని, ఇటువంటి తప్పుడు సమాచారాలను నమ్మవద్దని రైతులకు సూచించారు. ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు రైతులు కాకుండా దళారులు లేదా ఇతరులు ఇవ్వడం వల్ల బొప్పాయిని తక్కువ ధరకు రైతుల దగ్గర నుండి కొనే విధంగా ట్రేడర్లు అవకాశాన్ని సృష్టించుకుంటున్నారన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ , రైల్వేకోడూరు తాసిల్దార్ కు రైతుల దగ్గర నుండి బొప్పాయిని తక్కువ ధరకు కొంటున్నారంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ కలెక్టర్ విచారణ చేపట్టగా ఆ ఫిర్యాదులో నిజం లేదని తేలింది.ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హెచ్చరించారు. బొప్పాయి రైతులు తమ దగ్గర నుండి 9 రూపాయల కంటే తక్కువ ధరకు కొంటున్న ట్రేడర్లపై ఫిర్యాదు ఇచ్చేందుకు నేరుగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకు (9573990331, 9030315951) కార్యాలయంలో ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. రైతులు తమ ఫిర్యాదు నమోదు చేసేటప్పుడు ట్రేడర్ వివరాలు (ట్రేడర్ పేరు, ధర, వాహనం నెంబరు) , తమ వివరాలను (రైతు పేరు, గ్రామం పేరు, సర్వే నెంబరు) తప్పనిసరిగా తెలియపరచాలని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సూచించారు.

# జడ్పీటీసీ రీపోలింగ్ ప్రశాంతం

### బాయ్ కాట్ చేసిన వైకాపా.... 58.24 శాతం పోలింగ్

### బ్యాలెట్ బాక్సులు ఉర్దూ యూనివర్సిటీకి తరలింపు

### భారీ బందోబస్తు నిర్వహించిన పోలీస్ శాఖ

పులివెందుల, ఆగస్ట్ 13, ప్రభాత వార్త:

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ లో అక్రమాలు చోటు చేసుకునే అంటూ వైకాపా నుంచి మరియు వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఆర్వో అధికారులకు మీడియా ద్వారా ఫిర్యాదులు ఆరోపణలు చేయడంతో బుధవారం జడ్పిటిసి పరిధిలోని 3,15 రెండు పోలింగ్ కేంద్రాలలో రీపోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ బుధవారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది. మొత్తం 15 పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు జరిగాయని ఎన్నికల కమిషన్ కంటి తుడుపుగా రెండు పోలింగ్ కేంద్రాలలోనే రీపోలింగ్ నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేసిందని పూర్తిగా అన్ని కేంద్రాలలో రీపోలింగ్ నిర్వహిస్తేనే వైకాపా పార్టీ పాల్గొంటుందని ఎన్నికల కమిషన్ ఏకపక్ష నిర్ణయాన్ని నిరసిస్తూ రీపోలింగ్ ను బాయికాట్ చేస్తున్నట్లు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు పార్టీ వర్గాలు తెలిపాయి. వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అచ్చ వెల్లి, ఎర్రబల్లి కొత్తపల్లె గ్రామాల్లో జరిగిన రీ పోలింగ్ లో 58.24 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటపతి తెలిపారు.పోలింగ్ నెంబర్ 3, 15 బూతులలో మొత్తం 1765 ఓట్లకు గాను 1028 ఓట్లు పోల్ అయ్యాయి. మూడో పోలింగ్ బూతులు 1273 గాను 691 ఓట్లు, 14వ పోలింగ్ బూతులు 492 గాను 337 ఓట్లు పోలయ్యాయి. బ్యాలెట్ బాక్స్‌లను ప్రత్యేక వాహనాల ద్వారా పోలీస్ బందోబస్తుతో కడప ఉర్దూ యూనివర్సిటీకి తరలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఐజి ప్రవీణ్ ,ఎస్పీ అశోక్ కుమార్ లు పోలీస్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు.



ఓటు వేసి వస్తున్న మహిళలు

## స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలతో హోరెత్తిన పట్టణం

### జై భారత్-భారతమాతాకిజై అంటూ నినాదాలు

### విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖులు

### నేడు అర్థరాత్రి ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు సంబరాలతో పట్టణం హోరెత్తింది. ఓ వైపు విద్యార్థులు జాతీయజెండాలను చేతపట్టి భారీ ర్యాలీ, మరోపక్క కళాకారులచే నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, అధికారులు, పట్టణ ప్రముఖులు, విద్యాసంస్థల అధినేతలు విద్యార్థులు ర్యాలీలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు సంబరాల్లో పాల్గొన్నారు. జై భారత్, భారత్‌మాతాకి జై అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు పట్టణాన్ని దద్దరిల్లింపచేశాయి. వేలాది మంది విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలను ప్రదర్శిస్తూ పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకొంది. గత రెండు రోజులుగా స్వాతంత్ర్య దినోత్సవం ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిషన్‌కాంపౌండ్ నుంచి విద్యార్థులచే ఈ ర్యాలీ ప్రారంభమై గాంధీరోడ్డు, చిత్తూరు బస్టాండు, టౌన్‌బ్యాంకు సర్కిల్, అవెన్యూరోడ్డు, బెంగుళూరు బస్టాండు, అనిబిసెంట్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. అనీబిసెంట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మదనపల్లెకు ప్రత్యేకత ఉండడంతో మూడు రోజులు పాటు ముందస్తు వేడుకలు జరుపుతున్నామన్నారు. దేశ భక్తిని, స్వాతంత్ర్య ఉద్యమ సూర్తిని నేటితరాలకు అందించాలన్న ఉద్దేశ్యంతో ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న గురువారం పట్టణంలోని మహిళా సంఘాల వేలాదిమంది గ్రూపుసభ్యులతో మిషన్‌కాంపౌండు నుంచి టిప్పుసుల్తాన్ మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడే అర్ధరాత్రి స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యాసంస్థల అధినేతలు, వ్యాపారస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు సహకరించాలని కోరారు. గుర్రాల మీద స్వారీ చేస్తూ పట్టణ ప్రజలను ఆకట్టుకొన్నారు.ఈ కార్యక్రమంలో బిటి కళాశాల కరస్పాండెంట్ మునిరత్నం, విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ గురు ప్రసాద్, డాక్టర్ సేతు, శ్రీనివాసులు, రఘునాథ్‌రెడ్డి, కామకోటి ప్రసాద్‌రావు, గౌతంస్కూల్ లక్ష్మినారాయణ, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నాయకులు నవీన్‌చౌదరి, జేసిబి వేణు, మధు, షంషీర్, బాలు, పోర్డు లలితమ్మ, కౌన్సిలర్ గాంధీ, రైస్‌మిల్ శశి, సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.



## కాటమరాజు స్థల పట్టాను రద్దు చేయండి

### - గ్రామ ప్రయోజనాల కోసం కాటమరాజు స్థలాన్ని గుడి ఉత్సవానికి కేటాయించండి

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్



గాలివీడు, ఆగస్టు 13(ప్రభాతవార్త):

కొన్ని వందల సంవత్సరాలుగా గ్రామ ప్రజలందరూ సంక్రాంతి నాడు కాటమరాజు దగ్గర చిట్లాకుప్ప వేసుకొని పశువులను బెదిరిస్తూ పండుగ చేసుకుంటూ వస్తున్నారని ఈ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి పట్టా చేసుకొని చుట్టూ కంచె వేశాడని ఈ స్థలానికి సంబంధించి డీకేటీ పట్టాను రద్దు చేసి గ్రామ ప్రయోజనాల కోసం కాటమరాజు ఉత్సవానికి ఆ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరి తహసీల్దార్ భాగ్యలతకు సూచించారు. నూలివీడు పంచాయతీ నాగూరివాండ్లపల్లెకు సమీపంలో గత కొన్ని వందల సంవత్సరాలుగా సంక్రాంతి నాడు జరుపుకొనే కాటమరాజు ఉత్సవ స్తలాన్ని అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి డీకేటీ పట్టా చేయించుకుని దాని చుట్టూ కంచె వేసిన విషయాన్ని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్‌తో కలిసి కలెక్టర్ కాటమరాజు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మరొకసారి మా ఊరు పుట్టిన నాటి నుంచి ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ రోజున అంగరంగ వైభవంగా కాటమరాజు ఉత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గ్రామ ప్రజలకు తెలియకుండీ డీకేటీ పట్టా చేయించుకున్నాడని కలెక్టర్‌కు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కాటమరాజు స్థలాన్ని ఆక్రమించుకున్న కుటుంబసభ్యులకు ఎన్ని ఎకరాల వర కు డీకేటా పట్టా ఉన్నది.. ఎంత మంది పేర్ల మీద డీకేటీ ఉన్నది అనే విషయాన్ని పరి శీలించి వెంటనే కాటమరాజు స్థలాన్ని ఆక్రమించుకొన్ని డీకేటీ పట్టాను రద్దు చేయడానికి తగిన ప్రతిపాదనలు తమకు పంపాలని తహసీల్దార్‌కు తెలియజేశారు. కాటమ రాజుకు ఉత్సవాన్ని జరుపుకోవడానికి స్థలం ఇవ్వాలని తాను కూడా వారికి తెలియజేసినట్లు తహసీల్దార్ భాగ్యలత కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న పెన్నా, కుందూ నదులు

### మైలవరం,గండికోట ప్రాజెక్టుల నుంచి 10వేల క్యూసెక్కులు నీరు విడుదల... నిండుకుండలా పింఛా ప్రాజెక్టు

రాజంపేట, ఆగస్టు13 ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కడప జిల్లాలోని ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. గండికోట, మైలవరం ప్రాజెక్టుల నుంచి అధికారులు నీరు విడుదల చేశారు. మైలవరం ప్రాజెక్టు నుంచి మూడు గేట్లు ఎత్తి పదివేల క్యూసెక్కులు నీరు విడుదల చేశారు. దీంతో పెన్నా నది పరవళ్ళు తొక్కుతోంది. నందికొట్కూరు మండలంలో జలకచర్ల చెరువు తెగి పోవడంతో కుందూ నదికి పెద్ద ఎత్తున వరద నీరు వస్తోంది. పాపాగ్నికి కూడా స్వల్పంగా ప్రవాహం ప్రారంభమైంది. మరోవైపు కడప శివారులోని ఆదిమాయపల్లె ఆనకట్ట వద్ద పదివేల 17వేల తీసుకుల వరద ప్రభావం కొనసాగుతోంది. సుండుపల్లె మండలం పింఛానది నిండుకుండలా మారింది. ప్రస్తుతం నీటి నిల్వ సామర్థం తన కొంచెం తక్కువకు నీరు వచ్చింది. ఏ క్షణమైన ప్రాజెక్టు నిండితే గేట్లు ఎత్తివేస్తామని ప్రాజెక్టు ఇంజనీర్ నాయక్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు కూడా ఆయా గ్రామాలకు సమాచారం అందజేశారు. ఇష్టం ప్రాజెక్టుకు 57 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. నది లోకి 12 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.



సిద్ధవటం వద్ద పరవళ్ళు తొక్కుతున్న పెన్నా నది



ఆది నిమ్మాయపల్లి ఆనకట్ట వద్ద జల సవ్వడి



నిండుకుండలా పింఛా ప్రాజెక్ట్



మైలవరం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరుగులు


## శ్రద్ధాంజలి



మా అందరికీ ప్రేమానురాగాలను పంచి... మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి... 14.07.2025, సోమవారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

శ్రీమతి శ్రీయపురెడ్డి రమాదేవి

మరణం : 14.07.2025

ఇట్లు : భర్త : శ్రీయపురెడ్డి జయరామిరెడ్డి

కుమారులు : శ్రీయపురెడ్డి దిలీప్, శ్రీయపురెడ్డి సందీప్

మరిది : శ్రీయపురెడ్డి శివరామ లక్ష్మి రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : 14.08.2025వ తేది గురువారం చాపాడు మండలం, పెద్దచియ్యపాడు గ్రామం, మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగును.

## అంతర్ జిల్లా గజదొంగ అరెస్ట్

రాజుపాలెం, ఆగస్టు 13, ప్రభాతవార్త.



అంతర్ జిల్లాగజ దొంగను బుధవారం ఎస్సై కత్తి వెంకటరమణ తన సిబ్బందితో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు రూరల్ సిఐ బాల మద్దిలేటి విలేకరుల సమావేశంలో తెలిపారు. రాజుపాలెం పోలీసులు అరెస్టు చేసిన అంతర్ జిల్లా దొంగ తిమ్మారెడ్డి మహమ్మద్ రఫీ ని పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో సీఐ బాల మద్దిలేటి విలేకరుల సమావేశం నిర్వహించి దొంగను అరెస్టు చూపించి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ అనే గజ దొంగ చాలా కాలం నుండి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో దాదాపు 35 సార్లుకు పైన దొంగతనానికి పాల్పడినట్టు అనేకసార్లు పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లినట్లు కూడా తెలిపారు. ఈనెల 7వ తేదీ రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామంలో నంద్యాల వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి ఇంటిలో పట్టపగలు దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో ఇంటి యజమాని గమనించి దొంగను గుర్తించి ప్రశ్నించడంతో అతన్ని తలపైన ఇనుప రాడ్డుతో కొట్టి పారిపోవడం జరిగినది. ఈ విషయమై కేసు నమోదు చేసి గాలింపు చర్యల్లో భాగంగా బుధవారం గోపల్లె గ్రామం చెక్ ఫోస్ట్ దగ్గర గజదొంగను పోలీసుల సహాయంతో ఎస్సై కత్తి వెంకటరమణ అరెస్టు చేసి అతని వద్ద నుండి 50 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దొంగ హైదరాబాద్ లో నివాసం ఉంటూ పలు ప్రాంతాలలో పగలు సమయంలో తాళాలు వేసే ఇంటిని టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడేవాడు. రాజుపాలెం, టంగుటూరు గ్రామంలో గతంలో దొంగతనాలకు పాల్పడి దోచుకున్న బంగారు నగలను స్వాధీనం చేసుకోవడం అయినది అని ఆయన తెలిపారు. ఈ దొంగ కేవలం ఒక్కడే పగలు మాత్రమే దొంగతనాలకు పాల్పడి సొమ్మును దోచుకునేవాడని తెలిపాడు. ఈ దొంగ పైన కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో 23 పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ దొంగ గతంలో చేసిన దొంగతనాల కేసులో జైల్లో ఉండి మే నెల 3వ తేదీ విడుదలై నాలుగు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయట ఊర్లకు వెళతున్నప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, విలువైన ఆభరణాలు, నగలను చాలా జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కత్తి వెంకటరమణ రాజుపాలెం పోలీసులు పాల్గొన్నారు.

## శాశ్వత మాస కల్యాణానికి 1 లక్ష విరాళం

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 13 ప్రభాతవార్త



శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణంలో శుద్ధ ద్వాదశి రోజున శాశ్వత మాస కళ్యాణ మహోత్సవం నిర్వహించుటకు శ్రీ స్వామి వారి అనుజ్ఞ అయి ఉన్నది. కావున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు అయిన వి.దయానంద చారి మరియు వి.రఘువీరా రెడ్డి గార్లు ఎన్. వీరంభట్లయ్యస్వామి వారు మరియు బేస్తవారిపేట పూజారి ఆధ్వర్యంలో చైత్ర శుద్ధ ద్వాదశి రోజున శాశ్వత మాస కళ్యాణం నిర్వహించుటకు 1,12,116.00 అక్షరాల ఒక్క లక్ష పన్నెండు వేల నూట పదహారు రూపాయలు ఇవ్వటం జరిగినది. వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మరియు మేనేజర్ ఎన్. ఈశ్వరచారి ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు ఇవ్వడం జరిగినది.

## ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా



ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఏపీఎస్ ఆర్టీసీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయూఏ రాష్ట్ర కమిటీ 2 రోజులు ధర్నా కార్యక్రమానికి ఇచ్చిన పిలుపు మేరకు ప్రొద్దుటూరు డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ టీఆర్‌జీ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్యారేజీ గేటు వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు తక్షణమే పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, గవర్నర్ పేట 2 డిపోను ప్రైవేటు సంస్థకు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని వేతన సవరణ అయిపోయి ఇప్పటికే 2 సంవత్సరాలు పూర్తయిందని వెంటనే ఐఆర్ ప్రకటించాలని , పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను తక్షణమే చెల్లించాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు మరియు టెర్మినల్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపులు తక్షణమే చేయాలని, ఖాళీగా ఉన్న 8వేల పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు అయ్యవారప్ప, వై.బాబు, గ్యారేజీ సెక్రటరీ అశోక్, శేఖర్, దస్తగిరి, రవి, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్యాయంతో గద్దెనెక్కలేమని గుర్తు పెట్టుకోవాలి


వేంపల్లె ఆగష్టు 13.(ప్రభాత వార్త):



ఏ ఒక్కరూ అన్యాయంతో గద్దెనెక్కలేమని, ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలిసులు ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు. స్వతంత్ర అభ్యర్థి సైదాపురం సురేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాము, హేమాద్రీ లపై టిడిపికి చెందిన కొంతమంది దాడులు చేశారన్నారు. వాహనాలపై పెట్రోల్ పోసి చంపాలని అనుకున్నారన్నారు. దాడులు చేసిన వారిపై కేసులు పెట్టకుండా తమ పార్టీకి చెందిన వారిపైన పోలిసులు కేసులు పెట్టారన్నారు. ఈ సంఘటనకు సంబంధించి డీఐజీ వెటకారంగా మాట్లాడారని, పత్తి వ్యాపారం చేసుకునేందుకు వెళ్లారా? మేము లేకుంటే తలలు లేచేవని డీఐజీ మాట్లాడిన వ్యాఖ్యలు నాగరిక ప్రపంచం తలదించుకునేలా మారిందన్నారు. పోలీసులంటే భయం ఉంటే ఈ సంఘటనలు జరిగేవి కాదన్నారు. అలాగే బయట నియోజకవర్గాల నుంచి వచ్చిన టిడిపి కార్యకర్తలు ఉప ఎన్నిక జరిగే గ్రామాల్లో స్వైర విహారం చేశారన్నారు. పోలిసులు వారికి కావాల్సిన వ్యక్తులను గెలిపించాలని అనుకుంటే ప్రజాస్వామ్యం ఎందుకు? అని ప్రశ్నించారు. 20 ఏళ్ల కింద నాటు తుపాకులు, బాంబులు, ఈటలు పెట్టుకుని ఎన్నికలు చేసే సంస్కృతి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మళ్లీ ఆ సంస్కృతి తేవాలని చూస్తున్నారన్నారు. ఏదైతే చేయాలనుకున్నావో అదే నీకు శాపంగా మారుతుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కళ్లు తెరవాలన్నారు

## జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

వేంపల్లి: ఆగస్టు 13 (ప్రభాత వార్త):



పులివెందుల నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ధయ్యాలు వేదాలు వర్ణించినట్లుగా ఉన్నాయ్ అని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మాణిక్యం ఠాగూర్ గురించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. మీరు హుందా తనంగా మాట్లాడాలి కానీ ఇటువంటీ వ్యాఖ్యలు చేయడం మీకు తగధు. మాణిక్యం ఠాగూర్ గారికి జగన్ మోహనరెడ్డి క్షమాపణ చెప్పాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాను.

## కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రసాద్ ను కలిసిన పలువురు మాజీ కమిటీ సభ్యులు





బద్వేల్ అర్బన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త :

ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనమర్లపూటి శ్రీ రామచంద్ర ప్రసాద్ ను బుధ వారం వారి స్వగృహంలో మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు బచ్చు సుబ్రహ్మణ్యం పార్వతి, కోదండరామ స్వామి దేవాలయం సెక్రటరీ బచ్చు నాగేశ్వరరావు, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుధాకర్, సముద్రాల పుల్లయ్య, మదల్ల పల్లె సత్యం, దుద్యాల సత్యం, మునగా గోవిందు, కొలిశెట్టి సుబ్బారావు, సముద్రాల వెంకటేశ్వర్లు, బెస్తవేముల శ్రీనివాసులు, పసుపుల రవిశంకర్, జూటూరు సుదర్శన్, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య,మాలేపాటి సురేష్ బాబు, చాటకొండు వెంకటసుబ్బయ్య, యల్లనూరు వెంకటరమణ, తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో వారిని ఘనంగా సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి శాల అభివృద్ధికి కృషి చేయాలని ఆర్యవైశ్యుల సమస్యల పట్ల పలువురికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పలువురు కోరుతూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు, తాము కూడా ఉత్సవాల అన్నిటికి కూడా సహకారం అందించేందుకు కృషి చేస్తామని పలువు తెలిపారు. బద్వేల్ పట్టణంలోని ఆర్య వైశ్యులు అందరి సహకారంతో నూతన కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఆర్యవైశ్యులందరికి అందుబాటులో ఉంటూ అమ్మవారిశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కనుమరులపూటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రాయచోటి డిప్యూటీ డిఈఓగా నాగయ్య

రాజంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త



నందలూరు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న లంకాయగారి నాగయ్యను రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్య తలను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు వి. విజయరామరాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన త్వరలో రాయచోటి డిప్యూటీ డిఇఓగా బాధ్యతలను స్వీకరించనున్నారు. మండలంలోని లేబాక గ్రామానికి చెందిన నాగయ్య బీఎస్సీ బీఈడీ చదివి సెకండరీ గ్రేడ్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరారు. పదోన్నతిపై జీవశాస్త్ర ఉపాధ్యాయులుగాను, ప్రధానోపాధ్యాయునిగా జిల్లాలో వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి ప్రస్తుతం నందలూరు మండల ఒకటవ విద్యాశాఖ అధికారిగా విధులను నిర్వర్తిస్తున్నారు. డిప్యూటీ డిఇఓగా నాగయ్య నియామకం పట్ల మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించండి

దువ్వూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

కేసీ కాలువ పరిధిలో వరి సాగు చేసే రైతులు ఎక్కువగా యూరియా ఎక్కువగా వాడుతున్నారని దీని వల్ల నష్టం తప్ప ఎటువంటి లాభం లేదని అందువల్ల యూరియా వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి అమరనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం దువ్వూరు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎకరాకు 90కేజీలు మాత్రమే యూరియా వాడాలని అంతకు మించి వాడితే వరి గింజలు నాణ్యత కోల్పోతాయని అన్నారు. అలాగే పోటాష్ ను వినియోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం దువ్వూరు మండలానికి కావాల్సినంత యూరియా తెప్పించామని ఇంకా యూరియా కావాలని రైతులు అడుగుతుండటంతో దానిపై ఈ వివరణ ఇస్తున్నట్లు తెలిపారు. యూరియా అతిగా వాడ వద్దని అన్నారు. ఏదైనా ఎరువు వినియోగిస్తే దుక్కిలోనే వినియోగించాలని అన్నారు. అలాగే వరి, పసుపు, మినుము, వరి పంటలపైన చేపట్టవలసిన సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. అలాగే పంటల భీమా పథకాన్ని ఈ నెల 15వ తేదీ లోగా చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది రాం చరణ్ తదితరులు పాల్గొన్నారు.


## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కె.వి పల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త



కె.వి పల్లి మండలం, మదిపట్ల వాండ్లపల్లి పంచాయతీ, బసిరెడ్డి గారి పల్లి లో బాల్య వివాహము నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిబ్బందికి సమాచారం అందడంతో ఐసిడిఎస్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది కలిసి బాల్య వివాహం నిర్వహిస్తున్న వారి తల్లిదండ్రులకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ రాజమ్మ మాట్లాడుతూ బాల్య వివాహం అంటే 18 సంవత్సరాల నెలకు ముందే అమ్మాయిని లేదా 21 సంవత్సరాలు నిండక ముందే అబ్బాయిని వివాహం చేయడం. ఇది భారత చట్ట ప్రకారం నేరం మరియు శిక్ష అర్హమైన పని. బాల్యవాహం వల్ల బాల్యంలో విద్య ఆరోగ్యం భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని బాల్యవాహాలు ఎక్కువగా పేదరికం అజ్ఞానం సాంప్రదాయ ఆచారాల వల్ల జరుగుతాయి. బాలికలు చిన్న వయసులో గర్భవతిగా కావడం వలన మాత శిశు మరణాలు పెరుగుతాయి. 2006లో అమలైన బాల్యవాహ నిషేధ చట్టం ప్రకారం ఇటువంటి వివాహాలు చట్టం ప్రభుత్వం మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలు బాల్యవాహాలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నాయి. బాల్యివాహం జరిగితే చైల్డ్ లైన్ 1098 కి ఫిర్యాదు చేయవచ్చు విద్య,ఆర్థిక, స్వాలంబన, సామాజ మద్దతు బాల్యవాహాలు నిరోధించవచ్చు. బాల్యవాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని ఐసిడిఎస్ సిడిపిఓ రాజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాజమ్మ, కె.వి పల్లి మండల తాసిల్దార్ బి నరేంద్ర కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, కెవిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చిన్న రెడ్డప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల రహిత సమాజం కోసం



సుండుపల్లె, ఆగస్టు13, ప్రభాతవార్త:

మత్తు పదార్థాల వాడటం వల్ల యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఎంకేఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలు అలవాటు పడి డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని యువతకు తెలిపారు. గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు ఎక్కడ వినియోగించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రాణాంతకరమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు నో చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తమకు తెలియజేస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో మత్తు పదార్థాల రహిత సమాజం కోసం అందరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయిం చారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కె పల్లి ఆగస్టు 13 తర్వాత వార్త :

మండలంలోని చీనేపల్లి( జాంద్రపేట ) హై స్కూల్ నందు నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా మాదకద్రవ్యాల వలన యువత ఏ విధంగా చెడు వ్యసనాలకు లోనై వారి యొక్క భవిష్యత్తును కోల్పోతున్నారో ఐసిడిఎస్ సిడిపిఓ రాజమ్మ మరియు సూపర్వైజర్ శంకరమ్మ విద్యార్థులకు వివరించారు. మన మెదడు సరిగా పనిచేయదు. మన శ్వాస, గుండె, కాలేయం దెబ్బతింటాయి. మనం చదువులో, క్రీడల్లో వెనుకబడిపోతాము అని తెలిపి పిల్లలందరి చేత నషాముక్త భారత్ ప్రతిజ్ఞను చేయించారు.

## పించా దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

సుండుపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

మండల పరిధిలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు పించా ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకు గణనీయంగా పెరుగుతోంది . వర్షాలకు వరద నీరు అధికంగా ప్రాజెక్టు లోనికి చేరుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం బుధవారం సాయంత్రానికి 258 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నీరు చేరగా ప్రస్తుతం 996.6 అడుగుల నీరు నిల్వ ఉండగా ప్రాజెక్టులో మొత్తం నీరు 81.74 శాతం గా ఉందని జల వనరుల శాఖ ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరదల కారణంగా ప్రాజెక్టు ఏ సమయంలోనైనా నిండే అవకాశం ఉందని తెలిపారు. ప్రాజెక్టు నిండితే ఏ సమయంలోనైనా గేట్లు ఎత్తే అవకాశం ఉంది కావున ప్రాజెక్టుకు దిగువ ప్రాంతాలలో అనగా ముడుంపాడు, నగిరి, కురవ పల్లె, రాగి మానుబిడికి, చిన్న బిడికి, పెద్ద బిడికి లతోపాటు పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.

## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు




బద్వేల్ అర్బన్ ఆగస్టు : 13 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షులు పి.వి.ఎన్ ప్రసాద్, సెక్రటరీ కొలిశెట్టి రమేష్ మరియు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు,అలాగే బుధవారం రాత్రి వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ వసుంధర, ట్రెజరర్ ఉరిమి పద్మావతి మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి దేవి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహాలక్ష్మి అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని తుమ్మలపెంట సురేష్ బాబు సతీమణి జయప్రద దేవి, సాయి శరణ్ సతీమణి హర్షిని కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఒడి బియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రావణమాసంలో మహాలక్ష్మి అమ్మవారికి వడింపు కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో శుభసూచికమన్నారు, పలువురు ఆర్య వైశ్యులందరూ ముందుకు వచ్చి మహాలక్ష్మి అమ్మవారి వడిబియ్యం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. అమ్మవారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.

## భవిష్యత్తును స్వాగతించడం ఇండక్షన్ ప్రోగ్రామ్ 2K25

కడప ఆగస్ట్ 13, ప్రభాత వార్త:

విద్యా నైపుణ్యం మరియు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రముఖ కళాశాల అయిన కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆగస్టు 13, 2025న మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తన ఇండక్షన్ ప్రోగ్రామ్ 2కే25ని ఉత్సాహభరితమైన మరియు ఉత్తేజకరమైన వాతావరణంలో నిర్వహించింది. కొత్తగా చేరిన విద్యార్థులను కళాశాలలోకి స్వాగతించడం మరియు సంస్థ యొక్క దార్శనికత, విలువలు మరియు నాయకత్వాన్ని వారికి పరిచయం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమం స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది, ఈ కార్యక్రమానికి KSRMCని ప్రిన్సిపాల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్, కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి జిల్లా బాలల రక్షణ అధికారి బి.ఆర్. సుభాష్ యాదవ్; కడప అదనపు DMHO రవిబాబు; మరియు ముఖ్య అతిథి, గౌరవనీయులైన ఎస్. బాబా ఫక్రోద్దీన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్). వారి హాజరు కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను పెంచింది. ııı సంవత్సరం నిదిని విద్యార్థిని భావన చేసిన ఆత్మీయ ప్రార్థన గీతం సమావేశానికి ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ఆకర్షణను జోడించింది. తరువాత ప్రిన్సిపాల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్ విద్యార్థులు మరియు అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు, వారు ఫ్రెషర్లను స్వాగతించారు మరియు క్రమశిక్షణ, ఆవిష్కరణ మరియు పట్టుదల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కందుల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి, KSRMCEలో అందించబడిన సౌకర్యాలు మరియు అవకాశాలను ఉత్తమంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ముఖ్య అతిథి ఎస్. బాబా ఫక్రోద్దీన్ చేసిన ప్రసంగం ఈ కార్యక్రమానికి ముఖ్యాంశంగా నిలిచింది, ఆయన నీతి, న్యాయం మరియు నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జాతీయ గీతంతో కార్యక్రమం దేశభక్తి గీతంతో ముగిసింది. ఇండక్షన్ ప్రోగ్రామ్ 2కే25 విజయం వివిధ కోఆర్డినేటర్లు మరియు ఫ్యాకల్టీ సభ్యుల సమిష్టి కృషి ద్వారా సాధ్యమైంది. కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. వీర శంకర్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం మరింత సుసంపన్నం చేయబడింది, వీరి మద్దతు కార్యక్రమం అంతటా సాంస్కృతిక ఉత్సాహాన్ని మరియు సున్నితమైన సమన్వయాన్ని జోడించింది. వారి విలువైన సహకారాలు ఈ కార్యక్రమం కేవలం సమాచారంతో కూడినదిగా ఉండటమే కాకుండా, ప్రతి పాల్గొనేవారికి స్ఫూర్తిదాయకంగా మరియు చిరస్మరణీయంగా ఉండేలా చేసింది.




## పులివెందులలో రాజారెడ్డి రాజ్యాంగానికి స్వస్తి

### ఇంచార్జ్ మంత్రి సబితా ప్రభుత్వ విప్ ఆది,బిటెక్ రవి



పులివెందుల ఆగస్ట్ 13 ప్రభాత వార్త:


పులివెందులలో జడ్పిటిసి ఉప ఎన్నికతో రాజారెడ్డి రాజ్యాంగా నికి స్వస్తి పలికామని అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిందంటూ ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాక్షసి పాలన పోయి రామరాజ్యం వచ్చిందని , ఓటమి భయంతోనే వైకాపా నాటకాలు ఆడుతోందని, ప్రశాంతంగా ఓటరు తమ ఓటును వినియోగించుకున్నారని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి లు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల ప్రాంతానికి స్వరాజ్యం వచ్చిందని రాజారెడ్డి రాజ్యాంగం పోయి అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిందని అని ప్రజలు స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించు కున్నారనీ ఎన్నడు లేని విధంగా పులివెందులలో ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం జరిగిందనీ వైకాపా రీపోలింగ్ కావాలని నానా యాగీ చేసి తీరా రీపోలింగ్ నిర్వహిస్తే ఏజెంట్లను పంపకుండా బాయికాట్ చేశామని చెప్పడం వారి ఓటమి భయంతోనే అన్నారు. వైయస్ కుటుంబం ఎలా రాజకీయం చేస్తుందో వారి రాజకీయ చరిత్ర ఏమిటో ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసు అని అందుకే ఈ ఎన్నికలలో వారికి ప్రజలే బుద్ధి చెప్పారని అన్నారు. జరిగిన రెండు ఉపఎన్నికలలో మా అభ్యర్థులు విజయం సాధించడం తథ్యం అన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో కూడా కూటమి అభ్యర్థి విజయం కోసం మేము అందరం కలిసికట్టుగా పని చేస్తామని వారు పేర్కొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి నైతిక విలువలు లేవు కాబట్టే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారన్నారు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేలుకొని ప్రజాస్వామ్యం బద్ధంగా నడుచుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పేదప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ రీపోలింగ్ డ్రామా

### రీ పోలింగ్ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

### మీడియా సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల , ఆగస్ట్ 13 ప్రభాత వార్త:



జడ్పిటిసి ఉప ఎన్నికల రీపోలింగ్ ఒక డ్రామా అని, కోర్టును ఆశిస్తే చెప్పుకోవడానికి రీపోలింగ్ రెండు బూతులలో పెట్టడం జరిగిందని, 15 బూతులలో స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయడం జరిగిందని, ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఎన్నికలు, రీపోలింగ్ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ తేదీ జరిగిన పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు ఎలా జరిగాయో రాష్ట్రం మొత్తం చూశారు. ఇతర నియోజకవర్గాల నుంచి వందలాది మంది టీడీపీ వారు ఎలా బూత్లు ఆక్రమించారో అందరికీ తెలుసు. బుధవారం తెల్లవారు జామున 2 గంటలకు కేవలం 2 బూత్లలో మాత్రమే రీపోలింగ్ ప్రకటించారు. మేము స్పష్టంగా 15 బూత్లలో రీపోలింగ్ జరగాలని, కేంద్ర బలగాలతో ఎన్నిక జరపాలని మేము కోరాం. రాత్రికి రాత్రి కేవలం రెండు బూత్లలో రీపోలింగ్ అంటున్నారు. అసలు ఏజెంట్లను కూడా బూత్లోకి రానివ్వలేదు. అన్ని ఆధారాలు బయటకు వచ్చాయి. మహిళల ఓట్లను కూడా మగవాళ్లు వేసేశారు. కోర్టుకు ఆశ్రయిస్తామని ఈ రీపోలింగ్ డ్రామాను తెర మీదకు తెచ్చారు. మా స్టాండ్ 15 బూత్లలో రీపోలింగ్ జరపాలి. ఈ రెండు బూత్లలో జరుగుతున్న రీపోలింగ్ మేము బహిష్కరిస్తున్నాం. మొత్తం 15 బూత్లలో ప్రజాస్వామ అపహాస్యం అయ్యింది. మీడియాను కూడా అడ్డుకుని కెమెరాలు లాక్కున్నారు. గ్రామాల్లోకి వెళ్ళి ప్రజల్ని అడిగితే వాస్తవాలు బయటకు వస్తాయి. 15 బూతులలో వైసీపీ ఏజెంట్లను లేకుండా చేసుకుని జిల్లాలోని టిడిపి నాయకులు పులివెందులలో తిష్ట వేసి దొంగ ఓట్లు వేశారని, ఒక్క ఓటరు కూడా ఓటు వేయలేదు అన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగాకొత్త సంస్కృతిని తెరలేపిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. ఎక్కడైనా ఎన్నికలు జరిగినప్పుడు ఆ గ్రామము సంబంధించిన ఏజెంట్లు మధ్య ఘర్షణలు జరుగుతాయి కాని ఇలా బయట వ్యక్తులు వచ్చి చేయడం కొత్త ఆపరేషన్ బాబుదే అన్నారు. గ్రామాలలో లేకువై ప్రజలను అడిగితే వాస్తవాలు తెలుస్తాయి అన్నారు. కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామన్నారు.

## జగన్ బొత్స మధ్యవర్తిత్వంతో డిల్లీ పెద్దలతో బేర సారాలు

పులివెందుల, ఆగస్ట్ 13, ప్రభాత వార్త:



వైయస్ జగన్ బొత్సనారాయణను మధ్యవర్తిత్వంగా పెట్టుకొని డిల్లీ పెద్దలతో బేర సారాలు చేస్తున్నారు అని ,వైకాపా రిగ్గింగ్ ను ప్రతిఘటిస్తే ప్రజాస్వామ్యం కూని అంటారా ఏజెంట్లను కూర్చోపెట్టుకోలేక వైసీపీ చేతులు ఎత్తేసిందని వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలో భయం పుట్టుకొచ్చిందని, ఆచరించి మాట్లాడితే బాగుంటుందని, గతంలో మీరు చేసింది గుర్తుతెచ్చుకోవాలని, నువ్వు చేసిన పాపాలే ఇప్పుడు వెంటవస్తున్నాయి అని వైయస్ జగన్ పై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం సాయంత్రం తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 2004 నుంచి 2009 మధ్యలో జరిగిన ఎన్నికలలో మీరు పులివెందుల నుంచి జమ్మలమడుగు, రాయచోటి , కడప నియోజకవర్గాలకు వెళ్లి చేసిన దౌర్జన్యాలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు, 2022లో జరిగిన శాసనమండలి పట్టుబద్రుల ఎన్నికలలో లింగాల మండలంలో మా ఏజెంట్లను ఈర్చుడమే కాకుండా కొట్టి దౌర్జన్యం చేయలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల కౌంటింగ్ లో కూడా దౌర్జన్యాలు చేయడం జరిగింది అన్నారు. అప్పుడు పోలీసులతో మాపై దాడులు చేయించలేదా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర మీది కాదా అన్నారు. జగన్ సియం గా ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ వారిని కానీ ఇతర పార్టీల వారిని నామినేషన్ కూడా వేయనీయకుండా చించి వేసి కొట్టి తరిమి వేసి ఏకగ్రీవం చేసుకున్నది వాస్తవం కాదా అన్నారు. మీరు చేసిన దారుణాలు నేరాలు కథలు కథలుగా చెప్పుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్లమెంటరీ కార్య దర్శి బొజ్జం మైసూరారెడ్డి , వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుందూ నదికి జలకళ...

దువ్వూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

రాజోలి వద్ద కుందూ నదిలో జలకళ సంతరించుకుంది. బుధవారం ఉదయం రాజోలి వద్ద కుందు నదిలో 28225 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండగా సాయంత్రానికి 27100 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు ఏఈ జమాల్ వల్లి తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రానికి 1000 క్యూసెక్కుల నీటి మట్టం తగ్గిందని అన్నారు. ఈ ఏడాదిలో 27వేల క్యూసెక్కుల నీరు ప్రవహించడం ఇదే మొదటి సారి అన్నారు.

## రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలి

దువ్వూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకంలో క్షేత్ర స్థాయిలో ఉన్న రికార్డ్ లను సక్రమంగా ఉంచుకోవాలని ఏపీఓ లక్ష్మీ నారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్ లో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు వస్తున్నందు వలన ఉపాధి పనులు నిలిచి పోయాయని అన్నారు. ఉద్యానవన రైతులకు పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఉపాధి హామీలో 7 రకాల రికార్డులు ఉంటాయని వాటిని సరి చేసుకోవాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈసీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

బొర్రన్నగారి. వీరయ్య యాదవ్ తండ్రి బొర్రన్నగారి. వీరయ్యi (పాత పేరు), డోర్ నెంబర్ : 22/45-ఏ, వేపరాల గ్రామం, మైదుకూరు మండలం, కడప జిల్లా, ఏపీ, 516172, వీరు యాదవ్ బొర్రన్నగారి (కొత్త పేరు) గా మార్చడమైె నది గమనించ గలరు. ఫోన్:8520036591

# ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలి






మైదుకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి. పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియంను కట్టుకోవడానికి 14 ఆఖరు తేదని మండల వ్యవసాయ అధికారి ఈ.బాలగంగాధర్ రెడ్డి. తెలిపారు. మైదుకూరు మండలంలోని లింగాలదిన్నె మరియు గడ్డమాయ పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాలని ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే పంట నమోదు ప్రామాణికం అన్నారు. అలాగే ప్రధాన మంత్రి పసల్ భీమా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నోటిఫైడ్ చేయబడిన పంటలకు (పసుపు, ఉల్లి, కంది, జొన్నలు,మినుము,వరి) ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి రేపే ఆఖరు అని తెలియజేయడం జరిగినది.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు పాల్గొని పథకాల గురించి అవగాహన పొందాలని. ప్రతి రైతు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు , రసీదు తీసుకొని భద్రపరచుకోవాలన్నారు.అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్ డబ్బులు పడని రైతులు ఆయా గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆధార్ నెంబర్ తెలిపి పోర్టల్ లో స్టేటస్ చూసుకోవాలి. గ్రామము లో సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు.పకృతి వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ప్రతి రైతు రాబోయే రోజుల్లో సహజ సిద్ద పద్ధతుల ద్వారా పంటలు సాగు చేసి పండిస్తే వాటికి మంచి డిమాండు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బి టి ఎం పూర్ణ చంద్ర ఆత్మ డిపార్ట్ మెంట్ ద్వారా అమలు చేసే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



ముద్దనూరు.ఆగస్టు13. ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిమ్మాపురం నల్లబల్లె, స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది చేపట్టిన వ్యాధి నిరోధకటికాల కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, జిల్లా కమూన్యూనిటీ హెల్త్ అధికారి మునిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారంలో రెండు రోజులు ప్రతి బుధవారం, శనివారం వైద్య కేంద్రాలలో కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు తప్పకుండా వ్యాధి నిరోధక ఇంటికాల కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాల రికార్డులను తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా రాజుల సురేంద్రనాథ్ రెడ్డి

ముద్దనూరు.ఆగస్టు13. ప్రభాతవార్త:



మండల సహకార బ్యాంక్ సింగిల్ విండో చైర్మన్ గా రాజుల గురవాయి పల్లె గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులు సురేంద్రనాథ్‌రెడ్డిని నియమించినట్లు సహకార బ్యాంక్ సీఈఓ రత్నం ఉత్తర్వులు అందించినట్లు బుధవారం సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు సహకార బ్యాంక్ సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి,కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డికి, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి బిజెపి మండల అధ్యక్షునిగా కొనసాగి, వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ బిజెపి లో చురుకైన పాత్ర పోషించడంతో,ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి ల సహకారంతో గత సార్వత్రిక ఎన్నికలలో మండలంలో ఎన్డీఏ కూటమి విజయానికి ఎనలేని కృషి చేయడంతోనే ఈ పదవి లభించిందన్నారు.

## ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు, ఆగస్టు 13. ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి, కె, శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ ఉత్తర్వుల మేరకు ధర్మకర్తల మండలి నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 20 దినముల లోపు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## జేసీఆర్ చొరవతో కోసువారిపల్లి రోడ్డుకు మోక్షం.


తంబళ్లపల్లె ఆగస్టు 13 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె కోసువారిపల్లె ప్రధాన రోడ్డు గత వైకాపా పాలనలో మరమ్మతులకు నోచుకోలేదు. ఈ విషయమై ప్రభాతవార్తలో జేసీఆర్ మీరైనా పట్టించుకోండి శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. వెంటనే పి ఎం జి ఎస్ వై నిధులతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని సంబంధిత పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ నాగరాజు, డి.ఇ శ్రీనివాసులు, ఏ.ఈ లు నిరంజన్ రెడ్డి, అనితలు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నాణ్యత నియంత్రణ క్షేత్రస్థాయి(ఫీల్డ్ )ప్రయోగశాలను ప్రారంభించారు. అనంతరం వారు కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు, రాజేష్ నాయుడులతో కలసి కోసు వారిపల్లి రోడ్డును పరిశీలించి కోసు వారి పల్లెకు రూ7.45 కోట్లు తో డబుల్ రోడ్డు ఎనిమిది కిలోమీటర్ల మేర నాణ్యత లోపం లేకుండా నిర్మాణం త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు చేపట్టడంపై తంబళ్లపల్లె ఇన్చార్జి జయచంద్రారెడ్డి చూపిన చొరవకు టిడిపి నాయకులు పురుషోత్తం, సోమశేఖర్, కోసువారిపల్లె ప్రజలు, ఆస్పత్రి ఉద్యోగులు, వాహన చోదకులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదు

తంబళ్లపల్లె ఆగస్టు 13 ప్రభాతవార్త ః



ప్రభుత్వ అభివృద్ధి పనుల విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మండలంలోని గోపి దీన్నే పంచాయితీ దళితవాడలో హౌసింగ్ నిర్మాణాలపై ఆరా తీశారు. అనంతరం సచివాలయం తనిఖీ తో పాటు కస్తూరిబా బాలికల గురుకులం లో బాలికల మెనూ, విద్యా విధానం, సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష జరిగే పక్కా గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని పలు పంచాయతీలలో డంపింగ్ యార్డ్‌లో నిర్వహణ, పారిశుద్ధం పై పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎంపీడీవో థామస్ రాజాకు సూచించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన ఎన్ఆర్ఐ నాయకులు



కడప కార్పొరేషన్ ఆగస్టు13 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్లోబల్ ఎన్నారై కన్వీనర్ ఏ.సాంబశివ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, గల్ఫ్ అడ్వైజర్ నాయని మహేశ్వర్ రెడ్డి, కువైట్ కో కన్వీనర్ మన్నూర్ చంద్రశేఖర్ రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు పులపుత్తూర్ సురేష్ కుమార్ రెడ్డి, అడ్వైజర్ ఆరవ సుబ్బారెడ్డి లు మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరిని చిరు నవ్వుతో మాజీ సీఎం జగన్ పలకరించారని తెలిపారు. జగనన్న చిరు నవ్వే మాకు కొండంత ధైర్యం అని తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు జెడ్పిటిసి ఎన్నికల్లో అన్యాయంగా వైసిపి నాయకులు అరెస్ట్ చేశారని విమర్శించారు.

## పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు..



కడప కార్పొరేషన్ ఆగస్టు13 ప్రభాత వార్త:

పార్లమెంట్ సభ్యుడు పి.మిధున్ రెడ్డి త్వరగా విడుదల కావాలని వైసిపి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ ఆధ్వర్యంలో బుధవారం కడప అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా)లో ఎన్నారై నాయకులు ప్రత్యేకంగా ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా వైసిపి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ మాట్లాడుతూ మృదు స్వభావి, ప్రజా నాయకులు సామాన్య కార్యకర్తను కూడా ఎంతో అభిమానంతో పలకరించే మంచి మనసున్న పార్లమెంట్ సభ్యులు మిధున్ రెడ్డిని రాజకీయకక్షతో అక్రమ అరెస్ట్ చేశారని ఆరోపించారు. భారత దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో ఉన్నదని.. రాష్ట్రంలో మాత్రము లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఎద్దేవా చేశారు. కువైట్ కమిటీ సభ్యులు షేక్ గఫార్, ఎన్ . సుబ్బారెడ్డి, సి. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మిధున్ రెడ్డి గారికి గల్ఫ్ ప్రవాసాంధ్రులు అంటే ప్రత్యేక అభిమానం అని 2014 నుంచి 2019 వరకు ఎవరైనా దురదృష్టం కొద్దీ మరణించిన, అనారోగ్యానికి గురి అయిన వారిని, నడవ లేని స్థితులో ఉన్న వారిని కుల మతాలు చూడకుండా ఉచితంగా అంబులెన్స్ లో వారి వారి గమ్య స్థానాలకు మిధున్ రెడ్డి చేర్చేవారిని గుర్తు చేశారు. కార్యక్రమములో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, ప్రధాన అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా ( చాకోలెట్ ), కార్పరేటర్లు షేక్. షంషీర్, షేక్ జిలాన్ ( డిష్ జిలాన్ ) NRI లు జి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, షేక్ గయాజ్, బాబు భై , నాసర్, రాజా సాబ్, పీర్ బాషా, ఫారూఖ్, అహమద్, మస్తాన్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించలని రెండో రోజు ధర్నా



మైదుకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ప్రభుత్వ సంస్థ పరంగా ఏపీఎస్ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎన్ఎంయుఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 2వ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైదుకూరు తాలూకా ఏపీఎన్‌జి జిఓ సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, ఉపాధ్యక్షులు పెంచల రెడ్డి,జాయింట్ సెక్రటరీ రామగుప్త, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జనార్ధన్, ట్రెజరర్ బాబు డిపో సెక్రటరీ రాయుడు, అధ్యక్షులు రాజు, గ్యారేజ్ కార్యదర్శి వై.ఎస్. రాయుడు మాట్లాడుతూ తక్షణమే పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేయాలని,వేతన సవరణ సమయం ఐపోయి 2సంవత్సరాలు పూర్తియైనందున ఐ.ఆర్ ప్రకటించాలని, గవర్నర్ పేట 2 డిపోకు చెందిన 4.15 ఎకరాలు లీజుకు లులు సంస్థకు బదలాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## తుమ్మలకుంట కుటుంబాన్ని పరామర్శించిన అతికారి కృష్ణ

సిద్ధవటం ఆగస్టు 13 ప్రభాతవార్త.

సిద్ధవటం ఎగువపేటకు కు చెందిన తుమ్మలకుంట వెంకటసుబ్బయ్య ధర్మపత్ని తుమ్మలకుంట పార్వతమ్మ స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి యొక్క కుటుంబాన్ని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త శ్రీ అతికారి కృష్ణ పరామర్శించి వారి యొక్క కుటుంబానికి ధైర్యంగా ఉండాలని గట్టి మనసు చేసుకొని ముందుకు సాగాలని ఆమె ఆత్మకు శాంతి కలగాలని పార్వతమ్మకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినారు వారి యొక్క కుమారులు తుమ్మల కుంట సుబ్బారావు విజయ్ ధైర్యంగా ఉండాలని తెలియజేశారు మరియు సిద్ధవటం దిగువపేట గాంధీ వీధికి చెందిన కల్లోజి వెంకటేష్ 28 యువకుడు మంగళవారం రాత్రి కడప నుంచి ద్విచక్ర వాహనంలో సిద్ధవడంకు వస్తూ కడప రామాంజనేయపురం సమీపాన ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో మృతి చెందిన వెంకటేష్ మృదేహాన్ని కడప రిమ్స్ వెళ్లి డాక్టర్ తో మాట్లాడి పోస్టుమార్టం త్వరగా చేయాలని కోరారు వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య బీసీ నాయకుడు సిద్దయ్య పి గంగయ్య మునిస్వామి పి రాజా తదితరులు పాల్గొన్నారు



## సింగిల్ విండో చైర్మన్ గా సూర్యనారాయణ రెడ్డి.

తొండూరు ఆగస్టు 13 ప్రభాతవార్త:



స్థానిక తొండూరు మండలం మల్లెల గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాకు అత్యంత ఆప్తులు పందిళ్ళపల్లి సూర్యనారాయణ రెడ్డి తొండూరు మండల సింగిల్ విండో చైర్మన్ (సొసైటీ చైర్మన్) గా ఎన్నికైన సందర్భంగా మల్లెల గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. మల్లెల గ్రామంలో మరియు తొండూరు మండలంలో ఇతర గ్రామాల పరిధిలో పార్టీ తరఫున ప్రజలకు ఎంతో మంచి ఆదరాభిమానాలు సంపాదించుకున్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో ఉన్నత పదవులు పొందాలని అభినందనలు మీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి శ్రీనివాసులు మండలం నాయకులు తెలిపారు.

## నులి పురుగుల మందు పంపిణీ



రామసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల కేంద్ర పరిధిలోని మట్లవారిపల్లె పాఠశాల ఎగువ హరిజనవాడ, గాజులనగరం అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యా ర్థిని, విద్యార్థులకు బుధవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బండ జోల్ మాత్రలను ఏ ఎన్ ఎం లు, ఆశావర్కర్లు అందజేశారు. వీరు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో 6 నెలలకు ఒక సారి నులపురుగుల నివారణకు ఈ మందును పంపిణీ చేస్తామన్నారు. వీటి వల్ల విద్యార్థిని, విద్యార్థుల్లో రక్తహీనత, నీరసం, తలతిరగడం, కడుపునొప్పి వంటివి రావన్నారు. 0 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి మాత్రలు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం లు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఎంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

చాపాడు. ఆగస్టు 13. ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ వెలుగు అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ రజిని పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనికడప జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగిపోగు వెంకటయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## బద్వేలును కడప జిల్లాలోనే కొనసాగించాలి

ఆర్డీవోకు వినతి

బద్వేల్ అర్బన్ ఆగస్టు 13 ప్రభాతవార్త :

బద్వేల్ ను కడప జిల్లాలోని కొనసాగించాలని కోరుతూ బుధవారం బద్వేల్ పట్టణ అభివృద్ధి సొసైటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బద్వేల్ గురుమూర్తి, పాలేటి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు గనమంతు రాజేష్, కార్యదర్శి మారేళ్ళ శ్రీనివాసులు, పిచ్చయ్య, సత్తార్, అన్వర్ బాషా, నారాయణ మరియు పలువురు కమిటీ సభ్యులు ఆర్డీఓ చంద్రమోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బద్వేల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం కడప జిల్లాలోని కొనసాగించాలన్నారు, బద్వేల్ నియోజకవర్గం కడపకు దగ్గర్లో ఉంటుందని ప్రజలకు జిల్లా కేంద్రానికి పోవటానికి చాలా సులువు ఉంటుందన్నారు. అదే అన్నమయ్య జిల్లా రాజంపేటకు వెళ్లాలంటే కలసపాడు, కాసినాయన, పోరుమామిళ్ల, బి కోడూరు నుండి ప్రజలు పోవాలంటే 160 కిలోమీటర్లు పోవాల్సి ఉంటుందన్నారు. ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంటుందని కావున ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గమనించి బద్వేల్ నియోజకవర్గాన్ని కడప జిల్లాలోని కొనసాగించేటట్టు చర్యలు తీసుకోవాలని వారు విన్నవించు కున్నారు.



## సి.ఎం సందేశానికి ప్రతినిధులు తరలిరండి


తంబళ్లపల్లె ఆగస్టు 13 ప్రభాతవార్త ః

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మధ్యాహ్నం సాగునీటి వనరుల అభివృద్ధి పై వీడియో కాన్ఫరెన్స్ తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుందని మండల చెరువుల సంఘం అధ్యక్షుడు కొటాల శివకుమార్ తెలిపారు. కాన మండలంలోని చెరువు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు హాజరుకావాలని తమ చెరువుల సమస్యలను పరిష్కారించుకోవడానికి చక్కటి అవకాశమని కావున చెరువు సంఘం ప్రతినిధులు తప్పక హాజరుకావాలని ఓ ఆయన ప్రకటనలో సూచించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి అంగళ్ళు బస్టాండులో బుధవారం టిడిపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి పూసా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎంకు అభివృద్ధి, సంక్షేమం రెండూ కళ్ళతో సమానమని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా నాయిబ్రాహ్మణులు(బార్బర్‌షాపు)లకు 200యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి నెరవేర్చారన్నారు. దీంతో వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, మండల కన్వీనర్ వైజి.సూరి, జంగా రాఘవరెడ్డి, కురబలకోట మండల యూత్ అధ్యక్షులు శెట్టిసీతారామ్‌బాబు, రామక్రిష్ణ, కిరణ్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## అవయవ దానం పై అవగాహన అవసరం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :



కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్ రెడ్డి బుధవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని కొవ్వూరు గ్రాండ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనకు 2003లో లివర్, 2009లో కిడ్నీ మార్పిడి జరిగిందని, తాను ఇప్పటికీ ఆరోగ్యంగా వున్నానని తిరుమలకు పాదయాత్ర, తిరుమల నుండి విజయవాడకు పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి అవయవదానం తర్వాత కూడా ఆరోగ్యంగా జీవించవచ్చనే విషయంలో తానే ఉదాహరణ అని వివరించారు. ప్రస్తుతం అవయవ మార్పిడికి, శస్త్రచికిత్స, మందులకు కూటమి ప్రభుత్వం సహాయం చేస్తోందని గుర్తించాలన్నారు. అవయవదానంలో లివర్ మొదట కుటుంబ సభ్యులు, తర్వాత బంధువులు లేదా బ్రెయిన్ డెడ్ అయిన వారు ఇవ్వచ్చని, కిడ్నీ కూడా బ్రెయిన్ డెడ్ అయిన వారు, ఒకే రక్త వర్గం కలిగిన వారికి ఒక కిడ్నీ దానం చేసిన నష్టం వుండదని తెలియజేశారు. కావున అవయవదానానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జెడ్పిటిసి ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యం అపహాస్యం




కడప కార్పొరేషన్ ఆగస్టు 13 ప్రభాతవార్త:

ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల తీరు గమనిస్తే ప్రజాస్వామ్యం అపహస్యమైందని దేశ చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడు చూడలేదని వైసిపి కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషలు విమర్శించారు. టీడీపీ నేతల దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని ప్రజలు చూసారన్నారు. బుధవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ జెడ్పి ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ నేతలు వందల మంది తిష్ట వేసారని, ఓటు వేసేందుకు వస్తుం ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని, స్థానికులను వారి గ్రామాల్లో తిరగనివ్వలేదని మండిపడ్డారు. మంత్రి హోదాలో ఉన్న నాయకులే దగ్గరుండి రిగ్గింగ్ కు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రచార సమయంలో వైఎస్ఆర్సీపీ నాయకులపై దాడులు చేసి తిరిగి తమపై అక్రమ కేసులు బనాయించారన్నారు. డీఐజీ కోయ ప్రవీణ్ జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసినట్లు వివహించారని ఎద్దేవ చేశారు. కొన్ని బూత్ లలో అధికారులే దగ్గరుండి రిగ్గింగ్ చేశారని ఆరోపించారు. పలు ప్రాంతాల్లో మహిళలు తిరగబడిన సందర్భాలు ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాకా సురేష్, పులి సునీల్ కుమార్, రామ్మోహన్ రెడ్డి, దాసరి శివప్రసాద్, షఫీ, మునిశేఖర్ రెడ్డి, షఫీ, తోట కృష్ణ పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు దారి సౌకర్యం



జెసిబి సాయంతో దారి ఏర్పాటు చేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ రహమతుల్లా

పీలేరు ఆగస్టు 13 ప్రభాతవార్త :

పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రహంతుల్లా తన సొంత నిధులతో పట్టణంలోని మోడల్ కాలనీ నుండి నాగిరెడ్డి కాలనీకి దారి సౌకర్యం కల్పించి తన మానవత్వం చాటుకున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా దారి సౌకర్యం లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఏఎంసి డైరెక్టర్ బుధవారం జెసిబి సాయంతో ద్విచక్ర వాహనాలు, పాదచారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన మార్గాన్ని నిర్మించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు అధికారంలో ఉండగా పీలేరు పట్టణానికి చెందిన అర్హులైన పేదలకు పక్కా ఇళ్ళతో మోడల్ కాలనీ నిర్మించి ఇచ్చింది. రోజురోజుకు విస్తరిస్తున్న పీలేరు పట్టణంలోని నాగిరెడ్డి కాలనీ, మోడల్ కాలనీ మధ్య తగిన దారి లేక స్థానికులు రైల్వే ట్రాక్ క్రింది నుంచి ఉన్న చిన్నపాటి దారిలో కాలనీవాసులు రాకపోకలు సాగించేవారు. ప్రస్తుతం ఏర్పడిన మార్గంతో ద్విచక్ర వాహనాలు, ప్రజలకు దారి సౌకర్యం సమకూరినట్టైంది. దీంతో నాగిరెడ్డి కాలనీ, మోడల్ కాలనీ వాసులు రహంతుల్లాకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉన్నతాధికారులు దారి సమస్యపై స్పందిస్తూ శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, రఘు, లోకేశ్వరి, మణి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ ఆత్మహత్యా యత్నం

మదనపల్లెక్రైమ్, ఆగష్టు 13 ప్రభాతవార్త.

కట్టుకున్న భర్త, పట్టించుకోక పోవడంతో గర్భిణీ ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన బుధవారం పిటియం మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పిటిఎం మండలం టి. సదుంకు చెందిన శ్రీకాంత్, పావని (27) దంపతులకు ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం పావని ఏడు నెలల గర్భవతి గా ఉంది. భర్త గత కొంత కాలంగా తనను, బిడ్డను పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు బాదితురాలిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పిటియం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజారోగ్యం అందరి బాధ్యత

పీలేరు, ఆగస్టు 13 ప్రభాతవార్త:

పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. పట్టణంలోని అన్ని వీధుల్లో పర్యటించి జ్వరాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆతీజ్ఖాన్. శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, వార్డుమెంబర్లు నాగరాజనాయక్, సాంబశివారెడ్డి, అబీడ్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ డాక్టర్ హబీబాబాషా

## రెండు లారీలు ఢీకొని ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

మదనపల్లె ఆగస్టు 13 ప్రభాతవార్త.

రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం మదనపల్లె మండల పరిధిలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. కుప్పం, ఒడ్డిపల్లికి చెందిన డ్రైవర్ నారాయణ స్వామి (30) టెంపో లో మదనపల్లె టమోటా మార్కెట్ కు బయలుదేరాడు. హైదరాబాదుకు చెందిన వెంకటదుర్గా రావు(45) లారీలో పలమనేరుకు బయలుదేరాడు. మార్గమధ్యంలోని 150 మైలు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు లారీల్లోని డ్రైవర్లు ఇద్దరూ గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు బాధితులను 108 లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాధితులను ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు విచారిస్తున్నారు.

**CHANGE OF NAME**

★ I, ISMAIL SAB GARI SHAIK TAHASEEN WIFE OF ISMAIL SAHEB NOUSHAD AHAMED R/O H. NO 2/16, ISMAIL SAHEB STREET, CHENNURU VILLAGE, PO CHENNURU, YSR KADAPA DISTRICT, ANDHRA PRADESH-516162, HAVE CHANGED MY NAME AND SHALL HEREAFTER BE KNOWN AS ISMAIL SAHEB TAHASEEN.

(Ro.No. 18357)

## మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకం



పెనగలూరు ఆగస్టు 13 ప్రభాతవార్త

మాదకద్రవ్యాల వినియోగం ప్రాంతాకమని ఐసిడిఎస్ పెనగలూరు అరుంధతి వాడ అంగన్వాడీ కార్యకర్త చింతా భాగ్యమ్మ తెలిపారు. మాదకద్రవ్యాలను చిన్నవారైన పెద్దవారైన ఉపయోగిస్తే మరణాన్ని కొని తెచ్చుకున్న వారవుతారని అన్నారు. నషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ చిట్వేలు ప్రాజెక్టు సిడిపిఒ నిర్మల జ్యోతి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమం తలపెట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా సరే ధూమపానం మద్యపానం గుట్కా తాంబూలం వంటి మాదకద్రవ్యాలు ఉపయోగిస్తే చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా మాదకద్రవ్యాలకు ఉండవని అన్నారు మాదకద్రవ్యాలు ఉపయోగించడం ప్రారంభించినప్పటి నుండి జబ్బులకు దారి తీసుకున్న వారవుతారని అన్నారు. సమావేశానంతరం గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులచే మాదకద్రవ్యాల వినియోగించం అనే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు కొంచెం కన్నమ్మ, గ్రామ పెద్దలు పి రమణయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## బజారు వీధులో తిరంగ సందడి



రామసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని బజారు వీధి ప్రధాన కూడళ్ళులోని ఫ్యాన్సీ స్టోర్ల జాతీయ పతాకాల విక్రయాలు ఊపందుకున్నాయి. బజారు వీధులో ఉన్న సుబ్రహ్మణ్యం శెట్టి దుకాణంలో విద్యార్థులు కోసం కొన్ని పాఠశాలల యాజమాన్యాలు పతాకం ముద్రించిన బ్యాడ్జీలు, చిన్న పతకాలను కొనుగోలు చేసుకోవడం కనిపించింది. కార్యాలయాలు, వాహనాలకు కట్టుకునేందుకు మరికొందరు ఈ బావుటాలను కొనుగోలు చేశారు. సుబ్రహ్మణ్యం శెట్టి మాట్లాడుతూ మా దుకాణంలో విద్యార్థులకు కావాల్సిన సైన్స్ పరికరాలు, విద్యార్థులకు కావాల్సిన ఆటబొమ్మలు నుండి పండుగలకు కావాల్సిన వస్తువులు అందుబాటులో ఉంటాయాని ఆయన అన్నారు.

## వెలుగులోకి వచ్చిన బ్రిటిష్ కాలంనాటి నాణేలు

మైదుకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:



మైదుకూరు మున్సిపాలిటిలోని శెట్టి వారి పల్లె గ్రామంలో బ్రిటిష్ కాలం నాటి నాణేలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయని రచయిత, బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు.కొన్ని మాసాల క్రితం శెట్టి వారి పల్లి గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట ,నూతన దేవాలయం కట్టించారున్నారు. అప్పుడు ఈ పోలేరమ్మ విగ్రహం కింద స్వాతంత్రానికి ముందు (బ్రిటిష్ కాలం నాటి) 1911 నుంచి 1945 వరకు ఉన్న నాణేలు ఉన్నాయని చెప్పారు.కాపర్,సిల్వర్ తో తయారుచేసిన ఆనాటి కాలంలోని క్వార్టర్ అణా, ఒక్క అణా, వన్ పైస్ లభ్యమైనట్లు తెలిపారు. వన్ పైస్ నాణేనికి మధ్యలో రంధ్రం ఉందన్నారు. శెట్టి వారి పల్లి గ్రామంలో మొట్టమొదటగా పోలేరమ్మ తల్లి విగ్రహ కొద్దిగా చిత్రమవ్వటంతో ఊరి పెద్దలు నూతన విగ్రహాన్ని ప్రతిష్టచేశారని వివరించారు. ఆ నాటి విగ్రహమే తిరిగి పునః ప్రతిష్ట కొన్ని మాసాల క్రిందట చేశారని తెలిపారు. ఈ నాణేల గురించి శెట్టి వారి పల్లె గ్రామానికి చెందిన కొప్పర్తి మహేశ్వర్ రెడ్డి, కొప్పర్తి కిరణ్ కుమార్ రెడ్డి, దంత వైద్యులు కొప్పర్తి కేఎస్ఆర్ లు సమాచారం ఇచ్చారని ఆయన వెల్లడించారు.

## రేషన్‌షాపు తనిఖీ



తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం


కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలోని నండిరెడ్డిగారిపల్లెలోనే ప్రభుత్వ చౌకదుకాణాన్ని బుధవారం తహశీల్దార్ ధనంజనేయులు తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను తనిఖీ చేసి కార్డుదారులను విచారించారు. రేషన్‌షాపుల్లో స్టాక్ ఉన్నంత వరకు కార్డుదారులకు నిర్ణియిత సమయాల్లో డీలర్లు పంపిణీ చేయాలని తహశీల్దార్ ఆదేశించారు. అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా పంపిణీ చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడితే రేషన్‌షాపులు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిఎస్ డిటి చాణుక్య పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు

### బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :



మంత్రికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ఇండస్ట్రీయల్ ఏస్టేట్‌లో అక్రమ కట్టడాలు, బిటి కళాశాలలో అర్హత లేని అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేసినట్లు బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ తెలిపారు. బుధవారం విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయం నందు విద్యాశాఖ, ఐటిశాఖామంత్రి నారాలోకేష్‌ను కలసి అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ మదనపల్లెలోని ఇండస్ట్రీయల్ ఏస్టేట్‌లో చేపడుతున్న అక్రమ బహుళ అంతస్థుల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. ఇండస్ట్రీయల్ ఏస్టేట్ అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోలేదని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. అదే విధంగా బిటి కళాశాలలో గతంలో ఉన్న కరస్పాండెంట్ అర్హతలేని అధ్యాపకులను నియమించడంపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోకపోవడంపై మంత్రికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రెండు సమస్యలపైన తగు చర్యలు తీసుకొంటానని మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రి వెంటనే సంబంధిత అధికారులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలాని, శ్రీనాథ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల అనారోగ్యంపై నిర్లక్ష్యం వహించవద్దు

### వైద్యురాలు శ్రీ గిరీష

పీలేరు ఆగస్టు 13 ప్రభాతవార్త :



చిన్నారులకు మందులు వేస్తున్న దృశ్యం

వాతావరణం మార్పుల వల్ల శిశువుల్లో కలిగే అనారోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా వైద్య నిపుణుల తక్షణ చికిత్స మరియు సూచన సలహాలు పొందాలని తలుపుల ప్రధాన వైద్యాధికారి డా:శ్రీ గిరీష సూచించారు. నేడు గూడరేవుపల్లి ఫ్యామిలీ పిజియన్ కార్యక్రమంలో భాగంగా "అధిక వర్షాలు పిల్లల ఆరోగ్యం" అంశముపై తల్లిదండ్రులకు అవగాహన మరియు పిల్లలకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అధిక వర్షాల వల్ల ప్రతికూల వాతావరణం మార్పులవల్ల పిల్లల్లో జ్వరం,దగ్గు, గొంతునొప్పి విరేచనాలు, తక్షణ డాక్టర్ సలహాలు సూచనలు అవసరమని, పిల్లలకు తల్లి పాలు,కాచి చల్లార్చిన నీరు,తాజా పౌష్టికాహారం, చేతుల శుభ్రత, వ్యక్తిగత.. పరిసరాల శుభ్రత,వెచ్చటి వాతావరణ, జబ్బు చేసిన వ్యక్తుల నుండి దూరంగా ఉంచడం,సూచించిన సమయానికి వ్యాధినిరోధక టీకాలు,విటమిన్ ఎ ద్రావణం ఇప్పించడం చేయాలని. అప్పుడే పిల్లలకు శారీరక,మానసిక ఎదుగుదల చాలినంత పొందుతారని డా:శ్రీ గిరీష తెలిపారు. కార్యక్రమంలో ఏయన్ యం ప్రమీల, కృష్ణమ్మ,సిహెచ్ ఓ లావణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి




ప్లాస్టిక్‌పై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామంటూ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చంద్రమాకులపల్లె గ్రామంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపియన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ పూర్తిగా నివారించి కాలుష్య నియంత్రణకు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నో-పర్యావరణానికి ఎస్, శుభ్రగ్రామం-ఆరోగ్య భవిష్యత్తు వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజల్లో చైతన్యం పెంచారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, ప్రజలు కలసి ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకుడు సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

### సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి

కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :

రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలని మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి అన్నారు. బుధవారం కురబలకోట తహశీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చొరవచూపాలన్నారు. ఆర్ఓఆర్, రీసర్వే తదితర అంశాల గురించి రెవెన్యూ సిబ్బందికి ఆమె సూచనలు ఇచ్చారు. రికార్డులను పరిశీలించారు. తహశీల్దార్ ధనంజనేయులు, ఆర్ఐ శేషాద్రిరావు, విఆర్ఓలు, విఆర్ఏలు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## రైతులు ఇళ్ళ వద్దకే నాణ్యమైన ఎరువులు

### గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సిఈఓ నరసింహారావు




విలేకర్లతో మాట్లాడుతున్న సిఈఓ

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :

రైతులకు ఇళ్ళ వద్దకే నాణ్యమైన ఎరువులు ఉచిత రవాణా చేయడం జరుగుతుందని శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సిఈఓ నరసింహారావు తెలిపారు. బుధవారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్‌లో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీలో ఒకటైన పుష్కల్‌అగ్రో టెక్ లిమిటెడ్ రీటైల్ అవుట్‌లెగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కంపెనీలో ఎరువులు, క్రిమిసంహారక పురుగుల మందులు కొనుగోలు చేసిన వారికి ఇళ్ళవద్దకే ఉచితంగా రవాణా చేస్తామన్నారు. 29సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రీయ, జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ రైతుల యొక్క పురోగతి, ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్ననలు పొందుతున్న ఏకైక సంస్థ శివశక్తి గ్రూప్ అన్నారు. రాయలసీమలో ఇప్పటి వరకు 7పుష్కల్ అవుట్‌లెట్‌లను ప్రారంభించామన్నారు. ఇటీవల ఆదోని, ఎమ్మిగనూరు, పులివెందల, ఆలగడ్డలో ప్రారంభించామన్నారు. దేశ వ్యాప్తంగా 16రాష్ట్రాల్లో తమ కంపెనీ ఉత్పత్తులు జరుపుతున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసయ ఉత్పత్తులను రైతులకు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్, టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్, స్టోర్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, మేనేజర్ క్రిష్ణమూర్తి, ధనంజేయ, బాలాజి, అకౌంట్స్ వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

పీలేరు ఆగస్టు 13 ప్రభాతవార్త:

రైతు సేవా కేంద్రాలను అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం ఆయన పీలేరు మండలం, మేళ్లచెరువు తలుపుల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే శ్రీఅన్నమయ్య రైతు సహకార సంఘంలో నిల్వ ఉన్న ఎరువులను కూడా పరిశీలించారు. అనంతరం మేళ్ళచెరువులో పొలాలు చూసి, "పొలం పిలుస్తోంది " కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట సాగు చేసుకోవాలని, రసాయనాలు, ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించారు. వీటి ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గతుందని తెలియజేశారు. రైతులు సాంకేతిక పనిముట్లను వినియోగించుకోవాలని చెప్పారు. డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి. రమణారావు మాట్లాడుతూ రైతులు భూసార్ పరిక్షల ద్వారా సరైన మోతాదులలో సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందల వ్యవసాయాధికారిణిలు డి. రమాదేవి, జోత్స్న, బిందు, వెంకట్రమణ నాయక్, రైతులు గిరి, రైతుసేవాకేంద్ర సిబ్బంది. జయబ్బ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వేరుశనగ కులాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారుల బృందం

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యాను అభ్యసిస్తే భవిష్యత్తులో బంగారు బాట కలుగుతుందని ముఖ్య అతిధి ప్రముఖ సైకాలజిస్టు సుదీర్‌సంద్రా అన్నారు. బుధవారం విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సర బిటెక్ విద్యార్థులకు కేరీర్ కౌన్సిలింగ్, బిహేవీయర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో వివిధ రకాల మనస్థతత్వాలుకలిగిన వారితో ఎలా నడుచుకోవాలి, కాలనుగుణంగా వివిధ ప్రముఖులతో హుందాగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు బయోడేటా ప్రిపరేషన్‌లో మెలుకవలు తరగతి గదిలో పాఠ్యాంశాలను ఏ విధంగా గ్రహించాలి అనే అంశాలపై వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం అకడమిక్ అంశాలేకాకుండా జాబ్‌స్కిల్స్, ఆటల పోటీల్లో కూడా రాణించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడతూ బంగారు భవిష్యత్తు కోసం ఇలాంటి సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశవంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్.గౌష్‌బాషా, విభాగాదిపతులు హెచ్ఓడిలు, డాక్టర్ సిహెచ్ కళ్యాణి, అద్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీ నిత్యపూజస్వామి హుండీ లెక్కింపు

సిద్ధవటం ఆగస్టు 13 ప్రభాతవార్త



సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామపంచాయతీ లంకమల అభయ అరణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజస్వామి దేవస్థానానికి సంబంధించిన హుండీలను లెక్కించగా 1,38, 003/ఆదాయం వచ్చినట్టు. ఆలయ కార్య నిర్వహణధికారి ఏ శ్రీధర్ తెలిపారు స్వామివారి హుండీలో భక్తులు వేసిన కానుకల ద్వారా 02.06.2025 నుండి 13.8.2025 వరకు ఈఆదాయం వచ్చిందన్నారు కార్యక్రమం లో దేవాదాయధర్మ దాయశాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. శ్రీధర్,సిద్ధవటం పోలీస్ వెంకట రాముడు, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి,ఆలయ సిబ్బంది చంద్ర,అర్చకులు సుబ్రమణ్యం శర్మ,వంతాటి పల్లి గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రొద్దుటూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త




ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 78 మంది అనారోగ్యంతో చికిత్స పొంది సీఎం సహాయనిధి క్రింద 48 లక్షల 61వేల 986 రూపాయల చెక్కులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు. పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్య అవసరాల కోసం ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆసరా కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, టిడిపి నాయకులు కుతుబుద్దీన్, రసూల్ గౌస్, మీగడ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట





గోపవరం ఆగస్టు 13 ప్రభాతవార్త

నక్కలగండి హరిజనవాడ గ్రామంలో ఈరోజు శ్రీశ్రీ శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మొదటిరోజు అంగరంగ వైభవంగా జరిగింది గ్రామంలోని ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ బద్వేలు వారి సారథ్యంలో ఈ గుడి ప్రాంగణము ఏర్పాటు చేసి గుడిలో అన్ని వసతులు కల్పించి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎంతో మంది భక్తులు కార్యకర్తలు పాల్గొని మూడు రోజుల పాటు ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మూడవరోజు అనగా 15వ తేదీ శుక్రవారం శ్రీరామచంద్రుల వారి విగ్రహ ప్రతిష్ట రోజున భక్తులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు తెలియజేశారు ఈరోజు గ్రామ ప్రజలకు భక్తులకు శ్రీ పెరుగు వెంకటయ్య గారు( శ్రీ వెంకటేశ్వర బ్రిక్స్ ఫ్యాక్టరీ నక్కల గండి.) విశ్వహిందూ పరిషత్ నాయకులు టిడిపి నాయకులు విందు భోజనం ఏర్పాటు చేశారు వెంకటయ్య కుటుంబ సభ్యులందరూ పాల్గొని భక్తులకు వడ్డించడం జరిగింది పెరుగు వెంకటయ్య సమాజ సేవలో మానవ సేవలో తన వంతు సహాయం చేసే దానికి ముందు ఉండి నడిపిస్తారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు బిజెపి నాయకులు ఆర్ఎస్ఎస్ హిందు పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మాసూమ్ రఫీ

పీలేరు ఆగస్టు 13 ప్రభాతవార్త:


నియోజకవర్గంలోనే కలికిరి మండలం రాజకీయంగా ప్రాముఖ్యత కలిగి ఉండటం అందరికీ తెలిసిందే కలికిరి మండలంలో గతంలో అనేక పదవులను అనుభవించి మరోసారి రాష్ట్ర పదవి వరించడం వలన పదిమందికి సేవ చేసేందుకు వైకాపా నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో రాజంపేట పార్లమెంటు సభ్యులు వెంకట మిథున్ రెడ్డి ఆశీస్సులతో పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పట్టుదలతో కలికిరికి చెందిన మాసూం రఫీకి వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించి నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే చింతల చేతుల మీదుగా తీసుకోవడం మరింత ఆనందాన్ని కలిగిస్తున్నదని మాసూం రఫీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మండలానికి చెందిన మైనార్టీ నాయకులు మైనారిటీ సంఘాలతో అనేక అనుబంధాలు కలిగి ఉండటమే కాకుండా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ డైరెక్టర్ గా అదే విధంగా కలికిరి మండల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గా పనిచేయడంతో పదిమందికి సేవ గలిగే భాగ్యం ఏర్పడిందని మరింత మందికి సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించాలని అధిష్టానం నిర్ణయంతో నాకు కూడా ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యదర్శిగా నియమించడం పట్ల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధ్యక్షులు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డికి పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డికి జీవితమంతా రుణపడి ఉంటానని ఆయన అన్నారు అదేవిధంగా పదవి రావటంతో మరింత బాధ్యత పెరిగిందని కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పార్టీ కోసం పని చేయటమే కాకుండా ఆకలితో ఉన్న పదిమందికి నా వంతు సహాయం చేసి పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేసేందుకు ముందు ఉంటానని రఫీ అన్నారు.



ఎంపీ మిథున్ రెడ్డితో కలిసి ఉన్న మాసం రఫీ (పాత చిత్రం)



వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

కడప జిల్లా

పోరుమామిళ్ళ, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్, చక్రాయపేట

అన్నమయ్య జిల్లా

చిన్నమండెం, వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ,

ఇంటర్వ్యూ తేది : 16.08.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086